విలేకరులు కావలెను

పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్

90004 88885



Dr.PRK

# పవర్

పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప



రామకృష్ణ హాస్పిటల్స్

పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.



నిరుపేదలకు ఉచిత వైద్యం

రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 329 | సోమవారం 31 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4


# నేపాల్ వరదల్లో...788కి పెరిగిన మృతుల సంఖ్య



## రంగంలోకి దిగిన భారత రెస్క్యూ బృందాలు

### మొత్తంగా 2,500 మందికి పైగా గల్లంతు.. కొనసాగుతున్న సహాయక చర్యలు

**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**

నేపాల్-చైనా సరిహద్దుల్లో సంభవించిన జలప్రళయంలో నేపాల్‌లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నేపాల్‌లో మృతుల సంఖ్య 788కు చేరిందని నేపాల్ పోలీసులు ఆదివారం తెలిపారు. తాజా గణాంకాల ప్రకారం, చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 264 మంది మరణించారు. ఆ తర్వాత నవల్పరాసి ఈస్ట్‌లో 194, నవల్పరాసి వెస్ట్‌లో 120, గూర్ఖాలో 58, నువాకోట్‌లో 52, ధాడింగ్‌లో 50, తునహూన్‌లో 37, రుసువాలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు.కాగా, నేపాల్ వరదల్లో ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు అయ్యారని నేపాల్ పౌరులు ఉన్నారని పేర్కొంది. గుర్తుతెలియని మృతదేహాలను ..మిగతా 2లో



## నేపాల్‌లో సంభవించిన ఘోర ప్రకృతి విపత్తుపై డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్ర ఆవేదన

**వరంగల్, ఆగస్టు 30, 2026:** నేపాల్‌లో సంభవించిన తీవ్ర ప్రకృతి విపత్తు కారణంగా భారీగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.హిమాలయ ప్రాంతంలో హిమనదాలు, కొండ ప్రాంతాలు కూలిపోవడంతో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, భారీగా మట్టి, రాళ్లు మరియు నీటి ప్రవాహం దిగువ ప్రాంతాలకు దూసుకురావడంతో అనేక గ్రామాలు, ఇళ్లు, రహదారులు, వంతెనలు మరియు విద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు.ఈ విపత్తులో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం, వేలాది మంది గల్లంతవడం అత్యంత విషాదకరమని డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. గల్లంతైన వారిని సురక్షితంగా గుర్తించి, వీలైనంత త్వరగా రక్షించేందుకు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ఆయన కోరారు.ఈ క్లిష్ట సమయంలో నేపాల్ ప్రజలకు భారత్ అండగా నిలవడం అభినందనీయమని ఆయన అన్నారు. నేపాల్‌కు అవసరమైన వైద్య, రక్షణ, ఆహారం మరియు ఇతర అత్యవసర సహాయాన్ని భారత ప్రభుత్వం మరింత విస్తృతంగా అందించాలని విజ్ఞప్తి చేశారు."ప్రకృతి విపత్తులకు దేశాల సరిహద్దులు ఉండవు. ఈ విషాద సమయంలో నేపాల్ ప్రజలతో భారతదేశం మానవతా దృక్పథంతో నిలబడాలి. ప్రాణాలను కాపాడటం మనందరి మొదటి బాధ్యత. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. గల్లంతైన వారంతా క్షేమంగా బయటపడాలని కోరుకుంటున్నాను" అని డాక్టర్ రామకృష్ణ తెలిపారు.హిమాలయ ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంతో పాటు, విపత్తులను ఎదుర్కొనే సన్నద్ధతను పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు



## మంత్రివర్గ విస్తరణకు

# ముహూర్తం ఫిక్స్

### అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!

### రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

### మంత్రుల శాఖలను మార్చే పనిలో సీఎం, పీసీసీ వర్గాలు

### సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్ వర్గాలు

**హైదరాబాద్, పవర్ న్యూస్**



రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైందా? అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యేలోపే మంత్రి మండలి విస్తరణ, ప్రక్షాళనకు సీఎం సిద్ధమవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గడిచిన నాలుగైదు రోజులుగా రేవంత్ రెడ్డి తన జట్టులో మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలు, సామాజిక సమీకరణాలను ఇందుకు ప్రాతిపదికగా తీసుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. వారం, పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉ ందని పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ నడుస్తోంది. మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకునే విషయంలో కొనసాగుతున్న జాప్యం, సీడబ్ల్యూసీ సమావేశం సమయంలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా భేటీ కావడం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. నాలుగైదు రోజులుగా సీఎం కసరత్తు చేస్తుండడం లాంటి తాజా రాజకీయ పరిణామాలను ..మిగతా 2లో

## ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష

### ఆ ఒక్క చోట మాత్రం పోస్ట్‌పోన్- ఏం జరిగిందంటే?

### సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరు

### కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించిన పరీక్ష- 2 కేంద్రాల్లో నిలిచిన పరీక్ష- అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్, పవర్ న్యూస్**

నీట్ పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు వైద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్‌బీఈఎంఎస్) సంస్థ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. అయితే, రాజస్థాన్‌లోని జైపుర్‌లో 2 పరీక్ష కేంద్రాల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు. విద్యుత్ అంతరాయంతో పరీక్షలు సజావుగా జరగలేదని, తిరిగి సెప్టెంబర్ 5న పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 గంటలకు రీ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నాయి. పరీక్షా కేంద్రం, సవరించిన అడ్మిట్ కార్డులతో సహా తదుపరి వివరాలు విడిగా తెలియజేస్తామని ప్రకటించాయి. రీ షెడ్యూల్ చేసిన పరీక్ష కేంద్రాల్లో దాదాపు 300 ..మిగతా 2లో



## ప్రధాని మోడీకి ఉజ్బెకిస్థాన్

# అత్యున్నత పురస్కారం

### వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాల్లో ఇరు దేశాధినేతల చర్చలు

### సహకారానికి భారత్ ఉజ్బెకిస్థాన్ మధ్య కీలక ఒప్పందాలు

**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**



భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇరు దేశాల సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ..మిగతా 2లో

## హైదరాబాద్‌లో రూ.183 కోట్ల

# భారీ జీఎస్టీ స్కామ్

### వ్యాపారి ఖాతా హ్యాక్ చేసి దందా!

2లో..



## సైప్రస్‌లో పడవ బోల్తా

### సుమారు 270 మంది ప్రయాణికులు...

**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**

సైప్రస్‌లోని కైరేనియా నుంచి తుర్కియేలోని టౌచుకు సుమారు 270 మంది ప్రయాణికులతో వెళ్తుండగా బోల్తా పడింది. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు.. దాదాపు 159 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగాయి. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని కైరేనియా మేయర్ మురాత్ సెన్‌కుల్ వెల్లడించారు. మరోవైపు, ఈ ఘటనలో భారీ ప్రాణనష్టం జరిగినట్లు స్థానిక మీడియా పేర్కొంది. కోస్టు గార్డుకు చెందిన పడవలు, హెలికాప్టర్లు సహా ప్రయాణికుల పడవలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. బాధితులను ఆసుపత్రులకు చేర్చేందుకు తీరంలో అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. అయితే, ప్రమాద సమయంలో పడవలో కచ్చితంగా ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత లేదు.

# గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణకు ప్రజాభవన్‌లో ప్రత్యేక అధికారి కార్యాలయం ప్రారంభం: మంత్రి కొండా సురేఖ

(హైదరాబాద్, పవర్):





రాబోయే గోదావరి పుష్కరాలు అంటే తెలంగాణ, తెలంగాణ అంటే గోదావరి పుష్కరాలు అనేలా దేశ నలుమూలలలా రాష్ట్ర ప్రత్యేకతను చాటిచెప్పే విధంగా ముందస్తు ఏర్పాట్లు ఉండాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగం, స్థానిక సంస్థలు, దేవాదాయ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం కోసం ప్రజాభవన్‌లోని రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారి కార్యాలయాన్ని మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సెక్షన్లను పరిశీలించిన మంత్రి, నూతన కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు, సలహాల మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు తెలంగాణ ఆతిథ్యం, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం ప్రతిబింబించేలా సకల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ప్రాంతీయ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, ఉద్యోగులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

–పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# నేపాల్ వరదల్లో...788కి పెరిగిన మృతుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి...

గుర్తించే ప్రక్రియ కోసం, వాటిని దేశవ్యాప్తంగా 21 ఆసుపత్రులలో భద్రపరిచినట్లు పేర్కొంది. గల్లంతైన వారిలో 933 మంది హైడ్రోపవర్ (జలవిద్యుత్) ప్రాజెక్టు కార్మికులు కాగా, 592 మంది విదేశీయులు, 127 మంది విదేశీ గ్రూపులతో కలిసి ప్రయాణిస్తున్న ప్రయాణిస్తున్న నేపాల్ పౌరులు ఉన్నారని వెల్లడించింది. అలాగే నేపాల్ పోలీస్, నేపాల్ ఆర్మీ, ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్, కస్టమ్స్ ఆఫీస్, ఇమ్మిగ్రేషన్ ఆఫీస్‌కు చెందిన సిబ్బంది కూడా గల్లంతైన వారి జాబితాలో ఉన్నారని పేర్కొంది. ప్రస్తుతం 239 మంది క్షతగాత్రులు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని లేదా డిశ్చార్జ్ అయ్యారని పేర్కొంది. వీరికి సేవలు అందించడానికి విపత్తు ప్రాంతంలో 6 ప్రత్యేక శస్త్రచికిత్స వైద్య బృందాలను మోహరించినట్లు తెలిపింది.

### సహాయక చర్యలు ముమ్మరం

మరోవైపు 20వేల మంది భద్రతా సిబ్బంది భూమార్గం ద్వారా ఇప్పటివరకు మొత్తం 8,730 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. వైమానిక సిబ్బంది 363 హెలికాప్టర్ ట్రిప్పుల ద్వారా 236 మంది విదేశీయులతో సహా 3,081 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వరదల్లో చిక్కుకున్న ఒక హైడ్రోపవర్ టన్నెల్ నుంచి 279 మందిని రక్షించారు. మరోవైపు శిథిలాల కింద ఉన్నవారిని రక్షించేందుకు భారత్, చైనా స్పెషల్ రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. కాగా, గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు, సామూహిక అంత్యక్రియలతో నేపాల్‌లో హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి. బాధిత ప్రాంతాల కోసం నేపాల్ ప్రభుత్వం అత్యవసర నగదు సహాయాన్ని విడుదల చేసింది. ఇందులో భాగంగా రసువా, నువాకోట్ జిల్లాలకు చెరో 10 మిలియన్ల నేపాలీ రూపాయలు, ధాడింగ్‌కు రూ.5 మిలియన్లు, 15 స్థానిక ప్రభుత్వాలకు కలిపి రూ.67.5 మిలియన్ల చొప్పున కేటాయించింది.

ఆగస్టు 26న నేపాల్–చైనా సరిహద్దుల్లో విరుచుకుపడిన ఆకస్మిక వరద పెను విషాదాన్ని మిగిల్చింది. మరోవైపు టిబెట్‌లోని క్యిరాంగ్ కౌంటీలో 16 మంది మరణించగా 546మంది జాడ గల్లంతైంది. లాంగ్‌టాంగ్ నేషనల్ పార్క్‌లోని హిమానీనదం విరిగి లోయలో పడడం వల్ల 5.2 తీవ్రతతో సంభవించే భూకంపానికి సమానమైన శక్తి ఉత్పన్నమైందని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఇదే ఆకస్మిక వరదలకు కారణమైందని పేర్కొంది.

దాదాపు 100 కిలోమీటర్ల మేర రాళ్లు, బురదతో కూడిన వరద ముంచెత్తిందని పేర్కొంది.

### సొరంగంలో చిక్కుకున్న కార్మికులు

ఆకస్మిక వరదల ధాటికి రసువాలోని అప్పర్ త్రిశూలీ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ బురదతో నిండిపోవడంతో, 100 మందికి పైగా కార్మికులు చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్, సర్వైవర్ డిటెక్షన్, డీఎన్ఏ పరీక్షల కోసం నేపాల్ చేసిన విజ్ఞప్తి మేరకు భారత్ ప్రత్యేక నిపుణుల బృందాన్ని పంపించింది. అంతేకాదు ఆహారం, మందులు, దుప్పట్లు, రహదారుల పునరుద్ధరణకు ప్రీ–ఫ్యాబ్రికేటెడ్ బ్రిడ్జిలను అందజేసింది. వాతావరణం కాస్త అనుకూలించడంతో నేపాల్ సైన్యం, భారత రెస్క్యూ బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. చైనా కూడా నిపుణులను రెస్క్యూ ఆపరేషన్‌కు పంపింది. శిథిలాల కింద లభ్యమవుతున్న మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా పాడవడంతో, అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు డీఎన్ఏ నమూనాలు సేకరించి, ఆరుబయట సామూహికంగా ఖననం చేస్తున్నారు. కాగా టిబెట్‌లో వరద కారణంగా ఏర్పడిన బారియర్ సరస్సు ముప్పు తగ్గినట్లు చైనా నిపుణులు చెప్పడం పెద్ద ఉపశమనం కలిగించింది. ఆ సరస్సులోని నీటిమట్టం క్రమంగా తగ్గుతోందని స్పష్టమైనప్పటికీ, ఆ నీరు పూర్తిగా దిగువకు చేరేవరకు ప్రమాదం పొంచే ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. దేశాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు దాదాపు 5 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.40 వేల కోట్లు అవసరమవుతాయని నేపాల్ ప్రభుత్వం అంచనా వేసింది.

# ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష

మొదటి పేజీ తరువాయి...

మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు నగరాల్లోని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉన్నత వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

### రాజస్థాన్‌లో పరీక్షకు విద్యుత్ అంతరాయం

సాంకేతిక సమస్యల కారణంగా పరీక్షకు అంతరాయం కలిగిందని ఆరోపిస్తూ, సీతాపురలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు.

తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరని, పరీక్షను కేవలం తమ కేంద్రంలోనే మళ్లీ నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని రద్దు చేసి దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

### 'విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం'

మరోవైపు, ఈ ఘటనపై పోలీసు అధికారి లలిత్ శర్మ స్పందించారు. "సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే పరీక్ష సజావుగా సాగలేదని తెలుస్తోంది. కొందరి కంప్యూటర్లు పనిచేయగా మరికొందరివి పనిచేయకపోవడంతో పరీక్షకు అంతరాయం కలిగింది. పరీక్ష, నిర్వహణ తీరుపై విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం వారితో చర్చిస్తూ, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయం గురించి పరీక్ష నిర్వహణ సంస్థతో ఉన్నతాధికార స్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి" అని తెలిపారు.

### నీట్ యూజీ పేపర్‌లీక్ వివాదం

ఇదిలా ఉండగా, 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) మే 3న పెన్–అండ్–పేపర్ విధానంలో నిర్వహించిన నీట్ యూజీ 2026, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేశారు. అనంతరం, జూన్ 21న రీ టెస్ట్ నిర్వహించారు. అయితే పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, ఫలితంగా కొంత మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీ నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించారు. పరీక్షలో సంస్కరణలు తీసుకొస్తామని ప్రభుత్వం పేర్కొంది. పేపర్‌లీక్‌లో బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది.

# ప్రధాని మోడీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం

మొదటి పేజీ తరువాయి...

స్థాయికి పెంచడం ఎంతో సంతోషంగా ఉందని వెల్లడించారు. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు మోదీ రెండు రోజుల పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది. అంతకుముందు ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఇంధన రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. 'వికసిత్ భారత్', 'యాంగీ ఉజ్బెకిస్థాన్' అనే ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామని ఇరు దేశాధినేతలు ప్రకటించారు. "ఈ అత్యున్నత పురస్కారాన్ని నేను ఎంతో వినమ్రతతో స్వీకరిస్తున్నాను. ఇరు దేశాల మధ్య ఉన్న శతాబ్దాల నాటి ప్రాచీన స్నేహానికి, మన ఉమ్మడి వారసత్వానికి దీనిని వినమ్ర పూర్వకంగా అంకితం చేస్తున్నాను. మీ దూరదృష్టి గల నాయకత్వం, భారతదేశం పట్ల మీకున్న స్నేహభావం కారణంగా మన ద్వైపాక్షిక సంబంధాలు నిరంతరం బలోపేతం అవుతూ వచ్చాయి. ప్రతి క్షణం అవి సరికొత్త శిఖరాల దిశగా విజయవంతంగా దూసుకెళ్తున్నాయి. దీని ఫలితంగానే, నేడు మన సంబంధాలకు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అనే సరికొత్త స్థాయి లభించింది. అవార్డు ద్వారా గౌరవ ప్రతిష్టలు దక్కుతాయన్నది నిజమే, కానీ ఒక అవార్డు తనతో పాటు ఒక మహత్తరమైన బాధ్యతను కూడా మోసుకొస్తుందని నాకు బాగా తెలుసు. ఈ రోజు నేను ఈ అవార్డును స్వీకరిస్తున్న వేళ, ఆ బాధ్యతను మనస్ఫూర్తిగా గుర్తిస్తున్నాను. ఉజ్బెకిస్థాన్ చారిత్రక గడ్డ పైనుంచి నేను అక్కడి ప్రజలకు ఒక నమ్మకాన్ని ఇవ్వాలనుకుంటున్నాను. భారతదేశం ఎన్నటికీ తన బాధ్యతల నుంచి వెనకడుగు వేయదు, ఈ స్నేహాన్ని చిత్తశుద్ధితో నిలబెట్టుకుంటుందిమరో 2 రోజుల్లో ఉజ్బెకిస్థాన్ 35వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనున్న సందర్భంగా ఆ దేశ ప్రజలకు మోదీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. భారత్– ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి 15 ఏళ్లు పూర్తవుతున్న శుభ సందర్భంలో, ఇరు దేశాల సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నిర్దిష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఇరు దేశాలు కలసి ముందుకు సాగుతాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో 'యోగా ఫెడరేషన్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్' ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా సెషన్‌లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఉజ్బెకిస్థాన్‌లో యోగాకు విశేష ఆదరణ ఉందని, ఇది రెండు దేశాల ప్రజలు, సంస్కృతులను ఏకం చేస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. అంతకుముందు నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్ విమానాశ్రయంలో ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా యాంగి ఉజ్బెకిస్థాన్ పార్కును సందర్శించిన ప్రధాని, అక్కడి స్వాతంత్ర్య స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం ప్రవాస భారతీయులతో మోదీ సమావేశమయ్యారు. ప్రవాసులు అందించిన ఆప్యాయత తనను ఎంతగానో ఆకట్టుకుందని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రవాసులు ప్రదర్శించిన కథక్, అండిజాన్ పోల్కా నృత్యాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఉజ్బెకిస్థాన్‌లోని అధికారిక కార్యక్రమాల అనంతరం మోదీ కిర్గిజిస్థాన్ చేరుకుంటారు. బిష్కెక్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు.




# రాష్ట్రంలో 42 రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు. చేవెళ్లలో హైదరాబాద్ బీజాపూర్ రహదారి రోడ్డు పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రోడ్డు పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు వంకర టింకర్లు ఉండడంతో భూసేకరణ సమయంలో పరిశీలించలేదా అని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా హెచ్చుగా ఉండటంతో ఒకవైపు సర్వీస్ రావడం, మరోవైపు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తడబడడంతో హైదరాబాద్ బీజాపూర్ రోజువారి పనుల విషయంలో సమీక్షా సమావేశం నిర్వహించి రైతులు, స్థానికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమత, వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, శైలజా రెడ్డి తదితరులు ఉన్నారు.

# మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

మొదటి పేజీ తరువాయి...

చూస్తే మంత్రివర్గ విస్తరణతో పాటు ప్రక్షాళన ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ప్రస్తుత మంత్రుల శాఖల్లోనూ పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. దాదాపు మంత్రుల అందరి శాఖలను మార్చే పనిలో సీఎం ఉన్నట్లు పీసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 80 శాతానికి పైగా పూర్తయిన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించేందుకు కొందరు మంత్రులు అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్టు తెలుస్తోంది.

అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ : ప్రస్తుత కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మంత్రివర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉండగా, ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తే మరో రెండు స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. దీంతో మొత్తం మూడు నుంచి నాలుగు బెర్తులు అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త వారికి అవకాశం కల్పించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జిల్లాల వారికి ఈసారి అవకాశం : ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఈసారి అవకాశం కల్పించే విషయం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రి పదవిపై ఆసక్తి చూపుతుండడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో కేబినెట్‌లోకి తీసుకుని, స్పీకర్ పదవిని మరో నేతకు అప్పగిస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా సీఎం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఏఐసీసీ స్థాయిలో రాజగోపాల్ రెడ్డి పేరు ప్రతిపాదనకు వస్తే సమీకరణాలు మారే అవకాశం ఉందంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎన్నికలకు వెళతామని సీఎం పదే పదే చెబుతున్నారు. దీంతో ఆయనకు మంత్రి మండలిలో స్థానం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ పేరును పరిశీలించే అవకాశం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది. గవర్నర్ కోటాలో 3 స్థానాలు ఖాళీ : ఈ ఏడాది నవంబర్ గవర్నర్ కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఈరవత్రి అనిల్‌ను ముందుగానే కేబినెట్‌లోకి తీసుకుని, ఆ తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించే అంశాన్ని కూడా సీఎం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతల్లో చర్చ నడుస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను మంత్రి మండలిలోకి తీసుకునేట్లు అయితే స్పీకర్ కుర్చీ ఖాళీ కానుంది. ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. అంటే కేబినెట్ విస్తరణతో పాటు స్పీకర్ మార్పు, మంత్రుల శాఖల మార్పు, ఒకరిద్దరు మంత్రుల తొలగింపు, కొత్త వారికి అవకాశం ఇలా భారీ స్థాయిలో మార్పులు చేర్పులకు సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో రూ.183 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్

హైదరాబాద్, ఆగస్టు 30

హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపార సంస్థకు చెందిన జీఎస్టీ ఖాతాను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు, ఏకంగా రూ.183.61 కోట్ల విలువైన నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ మోసం వెనుక వ్యవస్థీకృత ముఠా హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన నిఖిల్ రెడ్డి, అనంతరెడ్డి అనే సోదరులు హయత్‌నగర్‌లో 'యుక్తా ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్' పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ఆగస్టు 3న ఆ సంస్థ అకౌంటెంట్, జీఎస్టీ పోర్టల్‌లో లాగిన్ అయ్యేందుకు ప్రయత్నించగా సాధ్యపడలేదు. లాగిన్ వివరాలు (క్రెడెన్షియల్స్) తప్పుగా ఉన్నాయని సందేశం వచ్చింది. అనుమానంతో పరిశీలించగా, జులై 23వ తేదీనే గుర్తుతెలియని వ్యక్తులు తమ కంపెనీ జీఎస్టీ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్, ఈ–మెయిల్ ఐడీని మార్చేసినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని యజమానులకు తెలియజేశారు.

# కనకదుర్గ కాలనీ పార్కును ఆదర్శ నమూనాగా తీర్చిదిద్దుతాం

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





(హన్మకొండ పవర్):

కనకదుర్గ కాలనీలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పార్కుతో పాటు కమ్యూనిటీ సెంటర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదివారం పరిశీలించారు. పార్కులోని నడక మార్గం (వాకింగ్ ట్రాక్), వ్యాయామ పరికరాలు (ఓపెన్ జిమ్), విద్యుత్ దీపాలు, పచ్చదనం మరియు నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన స్థానికులు, వాకర్లతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... కనకదుర్గ కాలనీ పార్కును అన్ని ఆధునిక సౌకర్యాలతో మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వాకింగ్ ట్రాక్‌పై నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. చిన్న పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేసి సురక్షితమైన వాతావరణం కల్పించాలని, కుటుంబ సమేతంగా సమయం గడిపేలా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.అలాగే వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పార్కు గోడలపై కాకతీయ కళా వైభవం, చారిత్రక కట్టడాల చిత్రాలను వేయించాలని సూచించారు. వృద్ధులు, మహిళల ధ్యానం (మెడిటేషన్) కోసం ప్రత్యేక హాల్, ఓపెన్ జిమ్ మెరుగుపరచడం, సోలార్ ఫెన్సింగ్ మరియు విద్యుత్ దీపాలను పటిష్టం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పార్కు అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై అధికారులతో సమన్వయం చేసుకుంటామని, తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత, జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

పర్వతగిరి / సంగెం (పవర్ ప్రతినిధి):

వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఆదివారం పలు వివాహ మహోత్సవ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పర్వతగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన బండ్లోజు రామ్ బ్రహ్మచారి కుమారుని వివాహ వేడుకలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంగెం మండల మాజీ ఎంపీపీ కక్కెర సదానందం గౌడ్ కుమార్తె వివాహ వేడుకల్లో భాగంగా 'ఎస్ఎస్ గార్డెన్స్' నందు నిర్వహించిన శుభకార్యానికి హాజరయ్యారు.అలాగే కౌండిన్య గౌడ ఫంక్షన్ హాల్‌నందు కోరుకొండపల్లి గ్రామానికి చెందిన జక్కుల సోమయ్య కుమారుని పెళ్లి వేడుకలో, 'ఎస్ఎస్ 5 గార్డెన్స్' నందు కరిమాబాద్ ప్రాంతానికి చెందిన ఆవునూరి కోటేశ్వర్ కుమారుని వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని వధూవరులకు అక్షతలు వేసి ఆశీర్వచన అందించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల స్థానిక నాయకులు, కార్యకర్తలు,



ప్రజాప్రతినిధులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

దంతాలపల్లి / హనుమకొండ (పవర్ ప్రతినిధి):

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తన స్వగ్రామమైన మాటేడుకు చెందిన సంపేట సుజాత – రాము గౌడ్ దంపతుల కుమారుడు శ్రీపాల్ గౌడ్, శ్రీదివ్యల వివాహ మహోత్సవ వేడుకలకు హాజరయ్యారు. దంతాలపల్లిలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగిన ఈ శుభకార్యానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన సతీమణి నాయిని నీలిమా రెడ్డి మరియు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా కళ్యాణ వేదికపై నూతన వధూవరులకు అక్షతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# పేదల ప్రాణాలు కాపాడేందుకు ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ కీలకం

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

(జాఫర్‌గఢ్ – పవర్ ):






గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా హైదరాబాద్‌లోని ప్రముఖ కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జాఫర్‌గఢ్ మండలం తీగుడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్‌లో అందుబాటులో ఉంచిన అత్యధునిక క్యాన్సర్ నిర్ధారణ పరికరాలను వైద్య బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. పలు రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించే విధానాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరీక్షల కోసం వచ్చిన గ్రామస్థులతో అప్యాయంగా మాట్లాడి ధైర్యం చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... మారుతున్న ఆహారపు అలవాట్లు, యాంత్రిక జీవనశైలి వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన అవగాహన లేకపోవడం, వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించలేకపోవడం వల్ల చాలామంది పేదలు క్యాన్సర్ బారిన పడి అకాల మరణం చెందుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి విషాదాలను నివారించాలంటే ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను గుర్తించే ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరమని వ్యాఖ్యానించారు.ఈ ఉచిత వైద్య సేవలను కేవలం ఒక్క గ్రామానికే పరిమితం చేయకుండా నియోజకవర్గం అంతటా విస్తరించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో త్వరలోనే ఒక భారీ మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలని కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందాన్ని కోరారు. దీనికోసం అవసరమైతే తానే స్వయంగా హైదరాబాద్ వెళ్లి కిమ్స్ యాజమాన్యంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. హనుమకొండలో అత్యధునిక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, ఇవి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# ధర్మసాగర్‌లో నూతనంగా 'రిలీఫ్ ఫిజియోథెరపీ క్లినిక్' ప్రారంభం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ (పవర్ ప్రతినిధి)

ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రిలీఫ్ ఫిజియోథెరపీ క్లినిక్'ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, క్లినిక్ వైద్యులతో కలసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం క్లినిక్‌లోని అధునాతన వైద్య పరికరాలను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.?ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ... మారుతున్న జీవనశైలి కారణంగా నేటి రోజుల్లో చిన్న వయసులోనే నడుము నొప్పులు, మెడ నొప్పులు, కీళ్ల నొప్పులు మరియు పక్షవాతం వంటి సమస్యలతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఫిజియోథెరపీ వైద్యసేవలు స్థానికంగా అందుబాటులోకి రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చులోనే మెరుగైన, గుణాత్మకమైన వైద్య సేవలు అందించాలని క్లినిక్ వైద్యులకు సూచించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రజాప్రతినిధులు, వివిధ నాయకులు, కార్యకర్తలు, క్లినిక్ వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# బాధితుడికి రూ. 1.50 లక్షల ఎల్.ఓ.సి పత్రం అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



(హన్మకొండ : పవర్ )

వర్ధన్నపేట నియోజకవర్గం, గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన నందిపాక కుమార్ కాలి శస్త్రచికిత్స సర్జరీ కోసం వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకు విజ్ఞప్తి చేశారు. బాధితుడి పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ఆయన వైద్య చికిత్స నిమిత్తం రూ. 1,50,000 (లక్ష యాభై వేల రూపాయల) విలువైన ఎల్.ఓ.సి మంజూరు చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారు.మంజూరైన ఎల్.ఓ.సి పత్రాన్ని హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితుడు మెరుగైన వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు బాధితుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ





## దేవరుప్పులలో ముత్యాలమ్మ బోనాల వేడుకలు ఘనం: బోనం ఎత్తి మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

( దేవరుప్పుల – పవర్ ):

దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని సాంప్రదాయబద్ధంగా తలపై బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించారు. స్థానిక మహిళలు, భక్తులతో కలిసి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తలపై బోనం ఎత్తుకుని ఆలయ ప్రాంగణానికి చేరుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదపండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించగా, అమ్మవారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యే స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రతి ఇంట సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను తీసుకురావాలని ముత్యాలమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవరుప్పుల మండల ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.బోనాల ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించగా, డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, సాంప్రదాయ కళారూపాల మధ్య జాతర ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భక్తులను పలకరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

## తిమ్మంపేటలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



(నర్సంపేట – పవర్ ):

నర్సంపేట నియోజకవర్గం తిమ్మంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవం మరియు శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రతి గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు ఆలయాలు ప్రధాన ప్రతీకలని తెలిపారు. దైవచింతన, ఆధ్యాత్మికతతో పాటు గ్రామ ఐక్యతను, సామాజిక విలువలను ఆలయాలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, గ్రామస్థులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# Dr. Ramakrishna Perumandla Expresses Deep Concern Over Devastating Disaster in Nepal



**Warangal, August 30, 2026:** Dr. Ramakrishna Perumandla, Senior Congress Leader and Chairman of Ramakrishna Charitable Trust, expressed deep concern and anguish over the devastating natural disaster in Nepal, which has caused widespread destruction and loss of precious lives.The disaster in the Himalayan region has resulted in sudden flash floods, landslides and massive flows of water, mud, rocks and debris following the collapse of glacier and mountainous formations. Several villages, roads, bridges, homes and hydropower infrastructure have been severely damaged, leaving hundreds of people dead and thousands missing.Dr. Ramakrishna said that the scale of the tragedy is deeply distressing and that every possible effort must be made to rescue those who are still trapped or missing. He urged the Nepalese authorities, international agencies and neighbouring countries to strengthen rescue, relief and rehabilitation operations on a war footing.He also appealed to the Government of India to continue extending all possible humanitarian assistance to Nepal and to provide medical, rescue and relief support wherever required.“Natural disasters do not recognise borders. At this difficult hour, India stands with the people of Nepal. Saving human lives must be our first priority. I pray for the departed souls and express my heartfelt condolences to the bereaved families. I also pray for the safety and speedy rescue of those who are still missing,” Dr. Ramakrishna said.He further stressed the importance of strengthening early-warning systems, disaster preparedness and climate-resilience measures in Himalayan regions, particularly in view of the increasing vulnerability of mountain ecosystems to extreme weather events and glacial changes.

# బోనాల పండుగలు ఐక్యతకు ప్రతీకలు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి యువత ఆవేశాలకు, ఈగోలకు దూరంగా ఉండాలి

### రాగన్న దర్వాజ పోచమ్మ బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే





(హనుమకొండ, పవర్):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగలు ప్రతీకలని, పండుగల ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. హనుమకొండలోని రాగన్న దర్వాజ పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా పాలరాంబండి గ్రామంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఏటా ప్రజలంతా ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఇదే క్రమంలో యువత ఆవేశాలకు, ఈగోలకు, కక్షలకు లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చిన్న తప్పిదం కూడా వ్యక్తి జీవితంతో పాటు కుటుంబం మొత్తాన్ని తీవ్రంగా నష్టపరిచే పరిస్థితికి దారితీస్తుందని హెచ్చరించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించినప్పుడే సమాజంలో ప్రశాంతత నెలకొంటుందని చెప్పారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తు కోసం కష్టపడాలని, ప్రజల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మన ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వారి అల్లుడు, యువజన నాయకుడు విష్ణు రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, నాయకులు తోట పవన్, కానుగంటి శేఖర్, బోనాల నిర్వాహకులు అరవింద్ అక్కినపల్లి, సుశీల్ మాడిశెట్టి, అఖిల్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



# మమితా జోష్

## మరో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

**ఆకట్టుకుంటున్న 'బెత్లెహెం కుటుంబ యూనిట్' తెలుగు ట్రైలర్**



'ప్రేమలు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన మలయాళ నటి మమితా బైజు మరోసారి ఆసక్తికరమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. మలయాళంలో ఓనం సందర్భంగా విడుదలై మంచి ఆదరణ పొందుతున్న 'బెత్లెహెం కుటుంబ యూనిట్' చిత్రం ఇప్పుడు తెలుగులోనూ విడుదలకు సిద్ధమైంది. సెప్టెంబర్ 4న తెలుగు రాష్ట్రాల్లో మైత్రీ మూవీ మేకర్స్ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. 'ప్రేమలు' తర్వాత దర్శకుడు గిరీష్ ఏ.డి, మమితా బైజు కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంలో మలయాళ స్టార్ నివిన్ పాలీ హీరోగా నటించారు. తాజాగా విడుదలైన తెలుగు ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రొమాన్స్, కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌ను సమపాళ్లలో మేళవించినట్లు ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది. ట్రైలర్ ప్రారంభంలోనే జస్టిన్ పాత్రను సరదాగా పరిచయం చేశారు. పాత పాటలను ఎంపీ3 ఫార్మాట్‌లోకి మార్చి ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేసే యువకుడిగా నివిన్ పాలీ కనిపించాడు. మరోవైపు విదేశాల నుంచి స్వగ్రామానికి తిరిగి వచ్చిన ఆష్లీ పాత్రలో మమితా బైజు ఎంట్రీ ఇస్తుంది. జస్టిన్, ఆష్లీకి గతంలోనే పరిచయం ఉన్నట్లు ట్రైలర్‌లో చూపించారు. చాలా రోజుల తర్వాత మళ్లీ కలుసుకున్న వీరిద్దరి మధ్య సరదా సంభాషణలతో కథ ముందుకు సాగుతుంది. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులను వినోదాత్మకంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది.



# టాలీవుడ్ పిలుస్తోంది

## ప్రియా భవానీ శంకర్‌కు కొత్త జీవితం

**'ఇరుముడి' హిట్‌తో గుడ్ లక్.. సీనియర్ హీరోయిన్‌కు టాలీవుడ్‌లో ఆఫర్ల జోరు**

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం 'ఇరుముడి' ఫీవర్ ఏ స్థాయిలో కొనసాగుతోందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విడుదలకు ముందు భారీ అంచనాలు లేకపోయినా.. సినిమా థియేటర్లలోకి వచ్చిన తర్వాత ప్రేక్షకుల ఆదరణతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. రెండో వారంలోనూ అదే జోరును కొనసాగిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. ఇటీవలి కాలంలో మీడియం రేంజ్ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమా ఈ స్థాయిలో ప్రేక్షకాదరణ పొందడం అరుదైన విషయమే. రవితేజ కెరీర్‌లోనే 'ఇరుముడి' బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విజయంతో చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపు దక్కుతుండగా.. ముఖ్యంగా హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ పేరు టాలీవుడ్‌లో మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. తెలుగులో ప్రియా భవానీ శంకర్‌కు ఇదే తొలి సినిమా కాదు. ఇప్పటికే 'కళ్యాణం కమనీయం', 'భీమా', 'జీబ్రా' వంటి చిత్రాల్లో నటించింది. నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆ సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమెకు టాలీవుడ్‌లో సరైన బ్రేక్ రాలేదు. అయితే 'ఇరుముడి' విజయంతో ప్రియా భవానీ శంకర్ కెరీర్‌కు కొత్త ఊపు వచ్చినట్లయింది. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్ల తర్వాత తెలుగులో ఆమెకు ఒక సాలిడ్ కమర్షియల్ హిట్ దక్కిందనే చెప్పాలి. న్యూస్ రీడర్‌గా కెరీర్ ప్రారంభించి, యాంకర్‌గా, సీరియల్ నటిగా ప్రయాణం సాగించిన ప్రియా భవానీ.. ఇప్పుడు వెండితెరపై హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. మూడు పదుల వయసు దాటినా యంగ్ అండ్ గ్లామరస్ లుక్‌తో కనిపించే ప్రియా భవానీ శంకర్‌కు 'ఇరుముడి' విజయం ఎలాంటి అవకాశాలను తెచ్చిపెడుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సరైన కథలు, బలమైన పాత్రలు ఎంచుకుంటే టాలీవుడ్‌లో ఆమె కెరీర్ మరింత వేగంగా దూసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## పొలిటికల్ మూవీలో వరుణ్ సందేశ్

**'ధర్మస్థల నియోజకవర్గం' ట్రైలర్ రిలీజ్**



సుమన్, సాయికుమార్, వితికా షేరు, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన పొలిటికల్ ఎంటర్‌టైనర్ ధర్మస్థల నియోజకవర్గం *. మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై మేరుం భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 4న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. "బంగ్లాదేశ్, శ్రీలంకల్లో జరిగిన అల్లర్లు మీకు గుర్తున్నాయా? దేశంలో అంతర్యుద్ధాలను ప్రోత్సహించడం, ప్రభుత్వాలను పడగొట్టడం.. అదే డీప్ స్టేట్ పవర్" అనే వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ఆసక్తికరంగా ప్రారంభమైంది. ఓ నియోజకవర్గం నేపథ్యంలో సాగే రాజకీయ కథ వెనుక పెద్ద కుట్ర ఉన్నట్లు ట్రైలర్ హింట్ ఇస్తోంది. సాయికుమార్ పాత్రను పవర్‌ఫుల్‌గా చూపించారు. "ఇది ధర్మస్థలం.. ఇక్కడ మంత్రి, ముఖ్యమంత్రి, రాజ్యాంగం అన్నీ నేనే" అనే ఆయన డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఆకట్టుకునేలా..

## చీరకట్టులో శ్రద్ధా హొయలు

## కొత్త అందాలతో సందడి

సందర్భం ఏదైనా, ట్రెండ్‌కు తగ్గట్టుగా స్టైలిష్‌గా కనిపిస్తూ అభిమానుల దృష్టిని ఆకర్షించే హీరోయిన్లలో శ్రద్ధా దాస్ ఒకరు. అందం, అభినయంతో పాటు గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. సోషల్ మీడియాలోనూ నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ ఫొటోలతో సందడి చేస్తుంటుంది. తాజాగా రాఖీ పండుగ వేడుకల సందర్భంగా సంప్రదాయ చీరకట్టులో మెరిసి అభిమానులను మంత్రముగ్ధులను చేసింది. 'శారీ సీజన్' అంటూ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోల్లో శ్రద్ధా దాస్ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకుంది. డీప్ వీనెక్‌తో కూడిన స్లీవ్‌లెస్ ప్లెయిన్ బ్లౌజ్‌కు బ్లాక్, మెరూన్, లైట్ క్రీమ్ రంగుల కలయికతో రూపొందించిన సింపుల్ డిజైన్ చీరను జత చేసింది. చీరలో సంప్రదాయ అందంతో పాటు ఆధునిక గ్లామర్‌ను మేళవించిన శ్రద్ధా దాస్ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వయ్యారంగా ఫోజులిస్తూ తన అందచందాలతో అభిమానులను ఫిదా చేస్తోంది. ఈ గ్లామరస్ లుక్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

